# మతం



చంప

**ఉదయాన్నే సుమతిగారింట్లో సత్య నారాయణ స్వామివారి వ్రతం. పురోహితుని మంత్రాలు, నేతి దీపాల కాంతి, అగరొత్తుల సువాసన, పట్టుచీరలు, నగలూ ధరించి వచ్చిన మహిళల హడావుడి చూస్తూ హాలులో ఒక మూల నిలబడి ఉంది పనిమనిషి రత్తాలు.**

ఆ హాలులో చోటు చాలక గుంపులు గుంపులుగా వరండా మీద నిలబడి కబుర్లు చెప్పుకుంటున్నారు కొందరు. "పాత పాపాలు కడుక్కొని కొత్త పాపాలు చేయడానికి కాబోలు ఈ వ్రతాలు" గొప్ప జోక్ చెబుతున్నట్లు నవ్వుతూ అన్నాడు ఒక హిప్పీలాంటి యువకుడు. అతని స్నేహితులు కూడా నవ్వుతుంటే ప్రక్కనే వున్న వృద్ధుని మనసు చివుక్కుమంది. ఈనాటి యువకులకు హిందు మతం అన్నా సంప్రదాయాలన్నా ఎందుకంత చులకన?

వ్రతం పూర్తయింది. భోజనాలకు ఇంకా సమయం ఉండడంతో ప్రసాదం తీసుకొని కొందరు వెళ్ళపోతుంటే భోజనాలకు రమ్మని మరీమరీ అందరికీ జ్ఞాపకం చేస్తూ చివరకు రత్తాలు వద్ద కొచ్చి ప్రసాదం యిచ్చింది సుమతి. కాని తీసుకోడానికి సంకోచిస్తూ "వద్దండీ అమ్మగారూ! పని పూర్తయింది కదా! ఇంక ఇంటికి వెళ్తానమ్మా. అబ్బాయి ఎదురు చూస్తూ ఉంటాడు" అంది రత్తమ్మ.

సుమతికి కోపం వచ్చింది కాబోలు గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది. అమ్మగార్ని బాధించి నందుకు రత్తాలు మనస్సు చివుక్కుమంది గాని తప్పదు మరి!

తను మతం మారింది. పూలు, బొట్టు పెట్టుకో కూడదనీ కొత్తమత చిహ్నం గల గొలుసు ధరించాలని ప్రార్థనాలయంలో చెప్పారు. తను విధవ కాబట్టి పూలు, బొట్టు ప్రసక్తి లేదు. కానీ పాత దేవుని ప్రసాదం తీసుకుంటే కొత్త దేవుడికి కోసం రావచ్చని భయం. అలా ఆలోచిస్తూ ఇల్లు చేరుకుంది రత్తాలు.

"ప్రసాదం తెచ్చావా అమ్మా!" నులక మంచం మీద అమ్మకోసం నిరీక్షిస్తున్న కిశోర్ ఆత్రంగా అడిగాడు. సుమతమ్మగారు ప్రతి సంవత్సరం వ్రతం చేస్తారు, ప్రసాదం యిస్తారు. చాలా బాగుంటుంది. కిశోర్‌కెంతో యిష్టం.

"లేదు బాబూ! ఆవిడ యిచ్చిందిగానీ నేనే తీసుకోలేదు" తల వంచుకొని గబగబా లోనికి వెళ్ళిపోయిందామె. కొడుక్కి కలిగిన ఆశాభంగం ఆమె హృదయాన్ని గుచ్చుకుంది. ఆమె వెనకనే వెళ్ళి "మనం మతం మారితే వాళ్ళ ప్రసాదం తీసుకోడానికేం? వాళ్ళ దేవుడు ఎంగిలి చేశాడనా? అయినా మనకి ఎంగిలి మెతుకులు తినడం అలవాటే కదా! ప్రసాదంగా కాక ఆహారంగా తీసుకోవచ్చు కదా! అన్నం, కూరలూ పెడితే తీసుకోవడం లేదా?" ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేశాడు.

నిజానికి ఆ ప్రశ్నలు ఆమె మదిలోనూ ఉన్నాయి. సమాధానాలే లేవు. "ప్రార్థనాలయంలో పాత దేవుడి ప్రసాదం తీసుకోకూడదని చెప్పారురా. మనం కొత్త దేవుడినే నమ్మాలి. పాత దేవుళ్ళని మరిచిపోవాలి" అంది రాజీగా. కానీ కిశోర్ సమాధానపడలేదు.

"అమ్మా! మనం కొనుక్కునే బియ్యం, కూరగాయలూ ఎవరు సృష్టించారు? పాత దేవుడా? కొత్త దేవుడా? పాతదేవుని సృష్టి అయితే మనం వాటిని కొనకూడదా? తినకూడదా?"

"కొత్త దేవుడే సృష్టించాడు కాబోలు" సగం అనుమానంగా అంది రత్తాలు.

మరో ప్రశ్న కోసం కిశోర్ నోరు తెరవగానే రత్తాలు చిరాకు పడిపోయింది. ఆమె చిరాకు పడడం సహజమే. ఎందుకంటే ప్రశ్నలు ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. జవాబులు తెలియవు. మన అజ్ఞానం మనల్నే వెక్కిరిస్తుంది. అందుకే ఏ మత పెద్దలైనా ప్రశ్నించే వారి మీద విరుచుకుపడతారు" చెప్పింది చెయ్యి ప్రశ్నించకు" అని శిష్యుల్ని కట్టడి చేస్తారు. చదువుతోంది పదో క్లాసు అయినా కిశోర్ ప్రశ్నలకూ జవాబు చెప్పలేం.

అమ్మ చిరాకు చూసి చిన్నబుచ్చుకున్నాడు కిశోర్. ఆ ఖిన్నవదనం చూసి బాధపడిన రత్తాలు "నాకేమీ తెలియదు నాయనా! ప్రార్థనాలయంలో పెద్దల్ని అడుగు" అంది అనునయంగా. కిశోర్ విసురుగా బయటకు పోయాడు.



# పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు

**వాస్తు దోషం లేకుండా చూసుకోండి, ఆరోగ్యంగా - ఆనందంగా జీవించండి!**

***పశ్చిమ నైరుతి మూల సహజంగా పల్లం ఏర్పడివున్న స్థలంలో గృహాన్ని నిర్మించవచ్చునా? మంచిది కాదని అంటున్నారు. మీ సలహా తెలియజేయగలరు.***

***- ఇ. సుబ్బయ్యశెట్టి, చిత్తూరు***

ఎట్టి పరిస్థితుల్లో కూడా మంచిది కాదు. సరిచేయడానికి కూడా వీలు లేదు గనుక వేరే స్థలం చూసుకోవడం ఉత్తమం.

***మేము 1987లో ఇంటిని నిర్మించాము. 1994 నుండి అంతా విరుద్ధంగా నడుస్తోంది అప్పులు పెరిగిపోయి, మా నాన్నగారు దిగులుతో చనిపోయారు. విముక్తి కోసం ఏంచేస్తే బాగుంటుందో తెలియజేయగలరు.***

***- జె. నరసింహారావు, ఖమ్మం***

మీరు ఇంటి పైభాగంలో దక్షిణ దిశ వదిలి, ఉత్తరం పారు గదులను నిర్మించారు. అందువలననే ఆర్థిక నష్టాలు కలిగాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో వున్న విధంగానే, డాబా పైభాగంలో కూడా వెంటనే గదులను నిర్మిచండి. అప్పుడు దక్షిణాన ఖాళీస్థలం మిగలదు. ప్రస్తుతం వున్న ఆర్థిక, అనారోగ్య సమస్యలు క్రమంగా తగ్గుముఖం పడతాయి. మరలా పొరపాట్లు జరగకుండా వుండాలంటే మంచి వాస్తు పండితుణ్ణి సంప్రదించి చేయడం మంచిది.

***సుమారు మూడు సం॥ క్రితం నిర్మించిన మా యింటిలో బయట బాత్‌రూమ్‌లను అశ్రద్ధ చేశాము. ఇప్పుడు వాటి అవసరం తెలుసుకున్నాము. మా ఇంటి ప్లాను పరిశీలించి, బయట రెండు, లోపలి వైపున ఒకటి బాత్‌రూం, లెట్రిన్లు నిర్మించాలనుకుంటున్నాం. వాటిని ఎలా ఏర్పాటు చేయాలో తెలియజేయగలరు.***

***- సి. సింగరాయుడు, ఒంగోలు***

ఇంటిని మిగతా పోర్షన్లను నేరుగా పరిశీలించనిదే దొడ్డ విషయాలను తెలియజేయడం కుదరదు.



***ప్రతి నెలా క్యాంప్‌గా వచ్చే మీరు యిటీవల చిక్‌మగలూరు రావటం లేదు. ఎప్పుడు వస్తారో చెప్పగలరు.***

***- పి. రాధికా గౌడ్, చిక్‌మగలూరు***

ఇళ్ళ నిర్మాణం తగ్గడం వలన ప్రతినెలా రానిది నిజమే. అవసరం అయినవారు ఫోన్ చేసినప్పుడు రెండు మూడు నెలలకు ఒకసారి వస్తున్నాను. చిక్‌మగలూరులో శ్రీ సత్యసాయిబాబా వారి మందిరానికి ప్లాను యిచ్చే అదృష్టం యిటీవల నాకు కలిగింది. ఫోన్ చేసి అపాయింట్‌మెంట్ తీసుకోగలరు.

***వాస్తు విజ్ఞానం పేరిట మీ రచనలు చాలా బాగుంటున్నాయి. మీ అపాయింట్‌మెంటుకు ఫీజు భారీగా వుంటుందనుకున్న మాకు మీతో ఫోన్‌లో మాట్లాడాక చాలా ఆశ్చర్యం వేసింది. మీలాగ పేరుగలవారిని కూడా సంప్రదించిన పిమ్మట మీదే ఎంతో న్యాయమని నిర్ణయం తీసుకున్నాము. సహజంగా మానవుడు మంచి పని చేయడానికి ఖర్చు గురించి ఆలోచిస్తాడు. మీ విషయంలో చాలా సంతోషం కలిగింది.***

***- జి. రామచంద్రరాజు, విశాఖపట్టణం***

మనస్సులో శంక లేకుండా ఒకసారి ఫోన్‌లో సంప్రదించిన తరువాత యదార్థం తెలిసిపోతుంది. అపారమైన ఫీజు తీసుకునే శక్తి నాకు వున్నా, తోటి ప్రముఖ పండితులకన్నా నాలుగో వంతు మాత్రమే నేను పడే శ్రమకు తీసుకుంటున్న విషయం సంప్రదించిన పిమ్మట అర్థమవుతుంది. ❋

***ప్రతి నెలా 8,9,10 తేదీల్లో డా. వాస్తు ప్రసాద్‌రెడ్డి గారు బెంగుళూరులో ఉంటారు. ఆయనను సెల్‌ఫోన్‌లో సంప్రదించగలరు.***

వాస్తు విజ్ఞానానికి సంబంధించి పాఠకులు తమ ప్రశ్నలని ఈ కింది చిరునామాకు పంపి సమాధానాలు పొందవచ్చు.

**డాక్టర్ వాస్తురత్న ప్రసాద్‌రెడ్డి,**
8-3-234/355, యూసఫ్ గూడ,
లక్ష్మీనరసింహానగర్,
హైద్రాబాద్ - 500 045.
సెల్ : 9849 789 996

---

## మతం కథ

(23వ పేజీ తరువాయి)

అయితే మారింది మతమేగానీ మనసులు కాదు. ఆ మనసులతో బాటు రాగద్వేషాలు, స్వార్థమూ వెంట తెచ్చు కున్నారు."

రోజా వెళ్ళిపోయాక స్తబ్ధుగా చాలాసేపు ఆలోచిస్తూ ఉండిపోయింది రత్తాలు. కొత్త మతంలో తను బావుకున్నదేమిటని మళ్ళీ సందేహంలో పడింది.

నులక మంచం మీద కిశోర్ ఉంగులు చుట్టుకుపోతూ మూలుగుతుంటే యింక ఉండబట్టలేక వాడిని రిక్షాలో ఆచార్యుల వద్దకు తీసుకు వెళ్ళింది.

మతం మారిన రత్తాలుని ఆయన నిందించలేదు. అసలా విషయమే తెలియనట్లు కిశోర్ కళ్ళు, నాలుక, నాడి పరీక్షించి "వ్యాధి ఏమీ లేదు రత్తాలూ! వేదన.. మనోవేదన. మనసులో ఏదో పెట్టుకొని బాధపడుతున్నాడంతే. అదేమిటో తెలుసుకొని నివారిస్తే ఆరోగ్యం అదే కుదుట పడుతుంది. మందులు అక్కరలేదు" అనేశాడు.

చిన్న పిల్లాడికి మనోవేదన ఏమిటి? అసలు ఆచార్యులే మనసులో ఏదో పెట్టుకొని మందులివ్వలేదేమో అనిపించినా కొడుకుని యింటికి తీసుకెళ్ళి నిజంగా నీ మనసులో వేదన ఉందా? ఎందుకు? ఏమిటి? అని లాలించి బుజ్జగించి మరీ మరీ అడిగింది. కిశోర్ చెప్పక తప్పలేదు.

స్కూలు రికార్డులో తన కులం, మతం మారలేదు. ప్రార్థనాలయంలో మాత్రం కొత్త మతం. స్కూలులో పాత కుల మతాల పేరు చెప్పి ప్రభుత్వ రాయితీలు పొందుతూ ప్రార్థనాలయంలో కొత్త మతం యిచ్చే ప్రయోజనాలు పొందడం తనని బాధిస్తోంది. పైగా టీచర్‌లు, ఫ్రెండ్స్ ఈ విషయం ఎత్తి చూపి గేలి చేస్తున్నారు. అటు పూర్తిగా పక్షిగా కాక, ఇటు పూర్తిగా జంతువుగా కాక రెండింటి లక్షణాలతో ఉండే గబ్బిలం లాంటి జీవితాన్ని భరించలేక మనస్తాపం గుండెల్ని కాల్చేస్తుంటే తరుచుగా జ్వరం వస్తోంది.

"అమ్మా! చాలా మతాలు మంచినే బోధిస్తాయి. కానీ ఏ మతానికి చెందిన మనిషిలోనైనా మంచీ చెడూ కలిసే ఉంటాయి. అలాంటప్పుడు ఒక మతం మంచిది కాదని ఇంకో మతంలో చేరడం అవసరమా? పాత మతంలో మనల్ని తిట్టేవారితో బాటు మనకు సాయం చేసే సుమతమ్మగారు, ఆచార్యులు లాంటి మంచివాళ్ళూ ఉన్నారు. కుట్టు మిషను ఇస్తారనో డబ్బు యిస్తారనో అమ్ముడుపోయి మతం మారితే అలాంటివాళ్ళకి కొత్త మతంలోనూ గౌరవం ఉండదు. సుమతమ్మగారి నుంచో, బ్యాంక్ నుంచో అప్పు తెచ్చుకొని మనం కుట్టు మిషను కొనుక్కోలేమా? ఎవరి దయాదాక్షిణ్యాల మీదనో మనం ఎందుకు ఆధారపడాలి? అదే నా మనోవేదన. ఒక మతంలో ఒక కాలు, ఇంకో మతంలో రెండో కాలు పెట్టి రెండు పడవల ప్రయాణం చేస్తే మనం ఏ తీరమూ చేరలేము. మనం ఏదో ఒక మతంలోనే ఉండాలి. ఏ మతంలో ఉండాలో నువ్వే నిర్ణయించు. ఈ గబ్బిలం జీవితం మాత్రం మనకొద్దమ్మా."

రత్తాలు దీర్ఘాలోచనలో పడిపోయింది. ←